

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
# తెలంగాణ దిక్సూచి
గురువారం | 20 | ఆగస్టు | 2026 | పేజీలు: 08


# ప్రజా సంక్షేమమే లక్ష్యం

### రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి సాగాలి

### ఎమ్మెల్యే గంగుల కమలాకర్



**కరీంనగర్, అక్షిత బ్యూరో:** నగర అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు తీసుకెళ్లాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. పార్టీలకు తావు లేకుండా కేవలం నగర అభివృద్ధి ఒక్కటే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ కపుల్ దేశాయ్, ఇంజనీర్ అధికారులతో కలిసి నగర అభివృద్ధిపై ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం నెలకొన్న వివిధ ప్రజా సమస్యలపై చర్చించి, వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎక్కడా లోపించకుండా ..మిగతా 2లో



# ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇళ్లు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్ల స్థలాలు ఇవ్వనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ హౌజింగ్ సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లెగూడెంలోని ప్రభుత్వ అసైన్డ్ భూములను గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలో ఉంటే క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి ఆక్రమణలను గుర్తించిన వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని మంత్రి అన్నారు.రూ.20 లక్షల వ్యయంతో పంచాయతీ కార్యాలయ భవనాన్ని కేవలం రెండు నెలల వ్యవధిలోనే నాణ్యతతో పూర్తి చేయడం పట్ల స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులను మంత్రి అభినందించారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేస్తున్నట్లు మంత్రి ప్రకటించారు. అర్హులైన వయోవృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు పింఛన్ల కోసం ఈ నెల 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ..మిగతా 2లో

### రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

### పల్లెగూడెం సమగ్ర అభివృద్ధికి రూ.61.76 కోట్లు కేటాయించినట్లు వెల్లడి


### పల్లెగూడెం గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి

# ఉన్నత లక్ష్యంతో ఉజ్వల భవిత

### ప్రణాళికాబద్ధంగా చదివితే మెరుగైన ఫలితాలు

### చదువుతోపాటు క్రీడలు, కళా రంగాల్లోనూ రాణించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**అలంపూర్, అక్షిత న్యూస్:** ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి బాలుర గురుకుల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. వివిధ తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. గణితంలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో పాటు అకాడమీ డిజిటల్ లెర్నింగ్ తరగతులను సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఎఫ్ఏ-1లో విద్యార్థులు ..మిగతా 2లో

# మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోనే నర్సింగ్ కాలేజీ

### నర్సింగ్ కాలేజీ నిర్మాణం పూర్తి చేస్తాం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** నర్సింగ్ కాలేజీ కోసం ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్నామని, స్థలం సమకూర్చుకోవడం, ల్యాండ్ అక్విజిషన్‌లో ఎదురైన ఇబ్బందులను అధిగమించి, మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోనే నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ..మిగతా 2లో







# కోతుల బెడద నియంత్రణపై పటిష్ట చర్యలు

2

### స్థానిక శాసనసభ్యుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు పోవాలి

### రైతులకు కోతుల బెడదను తప్పించాలన్న విషయంలో కృతనిశ్చయంతో పనిచేయాలి.

### జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY

గురువారం ।20। ఆగస్టు । 2026

## ప్రజా సంక్షేమమే లక్ష్యం




**మొదటి పేజీ తరువాయి...**

ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ సదుపాయాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా అప్రమత్తం కావాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. నగరంలో విలీనమైన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని, ఆయా ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతులు కల్పించాలని చొరవ చూపాలని చెప్పారు. స్మార్ట్ సిటీ, యూడీఐఎఫ్ యూసీఎఫ్ నిధులను ఏ ఒక్క డివిజన్‌కు పరిమితం చేయకుండా ప్రతి డివిజన్‌కూ సమానంగా కేటాయించి సమగ్రంగా అభివృద్ధి చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు నలువాల రవీందర్, గుగ్గిల్లపు జయశ్రీ, సుధగోని మాధవి, జమ్ము, యూసుఫ్, అలీ, గడ్డి ప్రదీప్, మల్లేశం, పలువురు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోనే నర్సింగ్ కాలేజీ



**మొదటి పేజీ తరువాయి...**

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. నర్సింగ్ కళాశాల మరియు హాస్టల్ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. నగరంలోని తిరుమల హిల్స్ నందు మెడికల్ కాలేజీ క్యాంపస్‌లోనే ఐదు ఎకరాల స్థలాన్ని నర్సింగ్ కాలేజీకి కేటాయించి, రూ.40 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ నిధులతో నర్సింగ్ కాలేజీ భవనం, హాస్టల్ భవనాలను రెండు బ్లాకులుగా నిర్మించనున్నట్లు తెలిపారు. మొత్తం దాదాపు 90 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణ పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ఇందులో కాలేజీ బ్లాక్ సుమారు 45,062 చదరపు అడుగులు, హాస్టల్ బ్లాక్ సుమారు 44,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మాణం జరగనుందని తెలిపారు. నర్సింగ్ కాలేజీ నిర్మాణాన్ని 18 నెలల్లో పూర్తి చేస్తామని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారని, నిర్ణీత సమయంలో పనులు పూర్తయితే మహబూబ్‌నగర్‌కు ఇది ఒక గొప్ప ఆస్తిగా నిలుస్తుందని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో ప్రారంభం కానున్న కొత్త జనరల్ హాస్పిటల్‌కు నర్సింగ్ విద్యార్థుల సేవలు, శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. మెడికల్ కాలేజీ క్యాంపస్ నుంచి జనరల్ హాస్పిటల్‌కు బస్ సౌకర్యం కల్పిస్తే నర్సింగ్ విద్యార్థులు, ట్రైనీలు క్రమం తప్పకుండా ఆసుపత్రికి వెళ్లి ప్రాక్టికల్ శిక్షణ పొందడంతో పాటు ప్రజలకు సేవలందించే అవకాశం ఉంటుందన్నారు. నర్సింగ్ కాలేజీ అత్యాధునిక సదుపాయాలతో, అద్భుతమైన వసతులతో నిర్మించనున్నామని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన శిక్షణ అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిరాజ్ ఖాద్రీ, కార్పొరేటర్ లలిత భానుచందర్, నాయకులు మైత్రి యాదయ్య, వాల్డాస్ ప్రతాప్ గౌడ్, జేసీఆర్, శ్రీశైలం, గ్యాస్ అంజి, గోపాల్ మెడికల్ కాలేజీ డైరెక్టర్ డాక్టర్ రమేష్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రాగిణి తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో ఉజ్వల భవిత

**మొదటి పేజీ తరువాయి...**

సాధించిన మార్కులను పరిశీలించి, రాబోయే పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. చదువుతోపాటు క్రీడలు, కళలు, ఇతర యాక్టివిటీస్‌లోనూ విద్యార్థులు పాల్గొనేలా చూడాలన్నారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు ఎక్కువ మంది 550కు పైగా మార్కులు సాధించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు.

మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని, ఫుడ్ కమిటీ సభ్యులు ప్రతిరోజూ ఆహారాన్ని తనిఖీ చేయాలని ఆదేశించారు.





వంటగది, స్టోర్ రూమ్‌ను పరిశీలించి వంట సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులను సరైన కొలతలతో కుట్టించాలని సూచించారు. కంప్యూటర్ విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులతో మాట్లాడి పలు సూచనలు చేశారు.

**కేజీబీవీలోనూ ఆకస్మిక తనిఖీ...**

ఎర్రవల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులతో మాట్లాడి ప్రతిరోజూ అందిస్తున్న ఆహారం, నాణ్యతపై ఆరా తీశారు. కేజీబీవీకి సంబంధించిన పలు రిజిస్టర్లను పరిశీలించారు. విద్యాలయం చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడిన కలెక్టర్ ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులై ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమం తప్పకుండా తరగతులకు హాజరై శ్రద్ధగా చదవాలని సూచించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గురుకుల ప్రిన్సిపల్ శ్రీనివాస్, కేజీబీవీ ప్రత్యేక అధికారి స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేదింటికి ఇందిరమ్మ ఇళ్లు

**మొదటి పేజీ తరువాయి...**

మంత్రి సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందిస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో 110 గ్రామ పంచాయతీ నూతన భవనాలు మంజూరై అన్ని గ్రౌండింగ్ అయి వివిధ దశల్లో ఉన్నాయన్నారు.



ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బిఎస్ఇ యుగంధర్ రావు పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి ఇఇ మహేష్ బాబు ఖమ్మం ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత కమీషనర్ శ్రీనివాస రెడ్డి పల్లెగూడెం సర్పంచ్ చుండూరి సుజన కృష్ణ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడద నియంత్రణపై పటిష్ట చర్యలు

**స్థానిక శాసనసభ్యుల, ప్రజా ప్రతినిధుల సహకారంతో ముందుకు పోవాలి**

**రైతులకు కోతుల బెడదను తప్పించాలన్న విషయంలో కృతనిశ్చయంతో పనిచేయాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





**మెదక్, అక్షిత బ్యూరో:** మెదక్ జిల్లాలో కోతుల బెడద నివారించడానికి స్థానిక శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధుల సహకారంతో వేగవంతమైన కార్యాచరణతో ముందుకు కదలాలని జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ సంబంధిత మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ చాంబర్లో కో తుల బెడద నివారణపై డీఎఫ్ఓ జోజి, డిపిఓ యాదయ్య, మెదక్, నర్సాపూర్, తూప్రాన్ మున్సిపల్ కమిషనర్స్ తో కలెక్టర్ ప్రతిమాసింగ్ సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెదక్ జిల్లాలో కోతుల బెడద తీవ్ర రూపం దాల్చడంతో అనేక పర్యాయాలు రైతుల నుండి ప్రజల నుండి పంటలను ధ్వంసం చేస్తున్నాయని, ఇండ్లలో దూరి ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయని, చదువుకునే విద్యార్థిని విద్యార్థులు కూడా వీటి దాడిలో గాయపడ్డ సన్నివేశాలు ఉన్నాయనీ ప్రజావాణిలో అనేక విన్నపాలు రావడం జరిగిందని, అనేకమంది ప్రజలు , రైతులు కోతులతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని వాటి నుండి పూర్తిగా విముక్తి చేయాలనే సదుద్దేశంతో క్షేత్రస్థాయిలో రైతుల పంటలను కాపాడాలని, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజల సహాయ సహకారాలు తీసుకోవాలని కలెక్టర్ ప్రతిమాసింగ్ మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు.

కోతులను పట్టడానికి వాటిని తరలించడానికి అవసరమయ్యే నిధులపై , ప్రజా ప్రతినిధులు స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహాయ సహకారాలు ఉంటాయన్నారు. కోతులను పట్టిన వెంటనే స్థానిక అటవీ అధికారుల ఎఫ్ఆర్ఓ సహకారంతో నిర్మల్ జిల్లాకు తరలించి కుటుంబ నియంత్రణ పద్ధతి ద్వారా వాటిని అక్కడే విడిచి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కోతుల బెడద నియంత్రణ ఒక ఉద్యమంలో చేపట్టి ముందుకు వెళ్లినట్లయితే దశలవారీగా వాటి నిర్మూలించడానికి అందరి సహాయ సహకారాలు అందుతాయని తద్వారా కోతుల నియంత్రణ జిల్లాగా మెదక్ జిల్లా అని తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అటవీ అధికారి జోజి, డిపిఓ యాదయ్య మున్సిపల్ కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

# కానాయిపల్లి ఆర్ అండ్ ఆర్ కేంద్రంలో సమస్యల పరిష్కారానికి చర్యలు

**ముందుగా లెవలింగ్ పనులు ప్రారంభిస్తాం**

**గ్రామస్తులు ఆర్ అండ్ ఆర్ సెంటర్ వర్కులకు సహకరించండి**

**ఆర్ అండ్ ఆర్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్**

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** కానాయిపల్లి ఆర్ అండ్ ఆర్ కేంద్రంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోని ముందుగా లెవలింగ్ పనులు ప్రారంభిస్తామని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. బుధవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయిపల్లి ఆర్ అండ్ ఆర్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి అక్కడ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. కేంద్రంలో స్థానికుల నుంచి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. స్థానికులు లెవలింగ్ పనులు, వర్షపు నీరు సక్రమంగా వెళ్లేందుకు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి





సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. అదేవిదంగా 18 సంవత్సరాలు నిండిన యువకులకు ప్లాట్లు కేటాయించాలని కలెక్టర్ లను కోరారు. అదేవిదంగా గతంలో కట్టిన డ్రైనేజిలు పూర్తిగా నాణ్యతను కోల్పోయిందని తిరిగి వాటి స్థానంలో కొత్తవి కట్టాలని విజ్ఞప్తి చేశారు. అవసరమైన చోట పనికిరాని డ్రైనేజీ లను తొలగించి మరమ్మత్తులు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. దీనిపై సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. రాత్రిపూట టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని ఉన్న మట్టిని వారు తీసుకెళ్తే ప్లాట్స్ లెవలింగ్ కు సరిపోదని వెంటనే వాటిని ఆపే విదంగా చూడాలని కలెక్టర్ ను కోరారు. వెంటనే కలెక్టర్ స్పందించి మట్టి తరలించే వాహనాలపై కేసులు నమోదు చేసి కోర్టుకు పంపాలని తహసీల్దార్ కు ఆదేశించారు. లెవలింగ్ పనులను నాణ్యతా ప్రమాణాలతో సక్రమంగా పూర్తి చేయాలని, వర్షపు నీరు నిలిచిపోకుండా సక్రమంగా ప్రవహించేలా డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్ అండ్ ఆర్ కేంద్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఆర్ అండ్ ఆర్ కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. పనులు నాణ్యవంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, సర్పంచ్ బి. శిరీష సాయి, తహసీల్దార్ సుభాష్ నాయుడు, ఎంపీడీఓ వినీత్, మాజీ ఎంపీపీ రావుల జితేంద్రనాథ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు, మాజీ ఉప సర్పంచ్ గోకరయ్య, బాజ గిరన్న, వార్డు సభ్యులు కొత్త వెంకటయ్య, వెంకటయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు, జిపివో ఉషోదయ్, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## లింగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్ పై అవగాహన

**హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** లింగాల మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు మాట్లాడుతూ: మొబైల్ యాప్ పై, వివిధ లింకులు ఓపెన్ చేయవద్దని, ఇతర వ్యక్తులు ఫోన్ చేస్తే ఓటిపి చెప్పరాదు, మైనర్ పిల్లలు బైక్ నడప రాదు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని. హెల్ప్ లైన్ 1930 మరియు డయల్ 100 తెలియజేయాలని సూచించారు.

సైబర్ నేరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు,గత వివరాలు, బ్యాంకింగ్ ఐన లు ఎవరితోనూ పంచుకోరాదు,

అపరిచిత, వ్యక్తులతో సోషల్ మీడియా లో స్నేహం చేయరాదు,టీఎస్ గూగుల్లో కస్టమర్ కేర్



నెంబర్ వె కళరాదు. ఆయా వెబ్ సైట్ యాప్ లేదా లలో మాత్రమే వెతకాలి. టీఎస్ బ్యాక్ డోర్ ద్వారా ఉద్యోగం అంటూ లేదా మరే ఇతర వెబ్ సైట్ అంటూ వచ్చే ఫోన్ కాల్స్, ఇమెయిల్స్ నమ్మవద్దు, ఫేస్బుక్ ప్రొఫైల్ లాక్ చేసి ఉండాలి. పేటీఎం, బ్యాంక్ అకౌంట్ కేవైసి అప్డేడేట్ చేయమని వచ్చే మెసేజ్ కాల్స్ లకు స్పందించవద్దు, బహుమతులు గెల్చుకున్నారని వచ్చే ఇమెయిల్స్, మెసేజ్లకు స్పదించవద్దు

**మీరు ఆశపడితే - మోసపోతారు జాగ్రత్త!!**

తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు పీసీలు షేక్ కుద్దూస్, కార్తీక్, కనకయ్య పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు కొండయ్య, ధరమ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## మల్టీపర్పస్ విధానన్ని రద్దు చేయాలి..

**గ్రీన్ ఛానల్ ద్వారా డబ్బులు జమ చేయాలి**

**జీవో నెంబర్ 51 సవరించాలి**

**ఇచ్చోడ అక్షిత న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ విధానన్ని రద్దు చేసి, గ్రామ పంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా ప్రతి నెల 1 వ తేదీన వారి ఖాతా లోనే డబ్బులు జమ చేయాలనీ సీఐటీ యూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న అన్నారు. తెలంగాణ గ్రామ పంచా యతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ ఆదిలా బాద్ జిల్లా కమిటీ పిలుపు మేరకు ఇచ్చోడ మండల కేంద్రంలోనీ ఎంపీ డీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరహార



దీక్ష బుదవారం రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మాట్లాడారు. కనీస వేతనం రూ. 26 వేలు ప్రకటించి, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభు త్వం కార్మికుల సమస్య లను పరిష్కరించడంలో విఫలం అయిందని ఆరోపించారు. గ్రీన్ ఛానల్ ద్వారా కార్మికుల ఖాతాలో ఒకటవ తేదీలోగా డబ్బులు జమ చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీని నెరవేర్చ డంలో నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవ హరించడం సబబు కాదన్నారు. జీవో నెంబర్ 51నీ వెంటనే సవరిం చాలనీ డిమాండ్ చేశారు. సమస్య లను పరిష్కరించకుంటే రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన లు ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జీపీ యూనియన్ జిల్లా కోశాధికారి రవి ఇచ్చోడ మండల అధ్యక్షులు అరేపెల్లి ఆంజనేయులు, మండల ఉపాధ్యక్షులు దుబాక రాము, మండల కోశా ధికారి దుబాక ఆశన్న, జన్నా రపు సాహెబ్ రావ్, ముక్కరి రాజేశ్వర్, పంచాయతీ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సక్రమంగా రేషన్ బియ్యం అందించాలి

**అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ**



**జడ్చర్ల , అక్షిత న్యూస్:** జడ్చర్ల పట్టణంలోని మదీనా కాలనీలో గల చౌక ధర దుకాణాన్ని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జడ్చర్ల తహశీల్దార్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ, డీటీతో కలిసి చౌక ధర దుకాణం నంబర్ 1423001ను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రేషన్ దుకాణంలో బియ్యం నిల్వలు, పంపిణీ ప్రక్రియ, రికార్డులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న బియ్యం అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సక్రమంగా, పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రేషన్ పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. లబ్ధిదారులకు రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆమె ఆదేశించారు. ఈ తనిఖీలో జడ్చర్ల తహశీల్దార్ నర్సింగరావు, ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ, డీటీ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాలకు మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను ఆహ్వానించిన అజయ్ యాదవ్



**ఉప్పల్ అక్షిత ప్రతినిధి, ఆగస్టు 19:** బోడుప్పల్‌లో నిర్వహించనున్న బోనాల ఉత్సవాలకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ మేరకు మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ బుధవారం మంత్రిని కలిసి ఉత్సవాలకు హాజరు కావాలని ప్రత్యేకంగా ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా బోడుప్పల్‌లో నిర్వహించనున్న బోనాల ఉత్సవాల ఏర్పాట్లు, కార్యక్రమాల వివరాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్న ఈ ఉత్సవాలకు మంత్రి హాజరై అమ్మవారిని దర్శించుకోవాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. బోడుప్పల్ ప్రాంతంలో బోనాల పండుగను ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని నాయకులు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బోనాల ఉత్సవాలకు స్థానిక ప్రజలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. పండుగను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ డివిజన్ అధ్యక్షుడు బొమ్మక్ కళ్యాణ్, చెంగిచెర్ల డివిజన్ అధ్యక్షుడు పోగుల దిలీప్ రెడ్డి, బి–బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు సుమన్ భూక్యా, కిరణ్ కుమార్ రెడ్డి, చీరాల నర్సింహా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జక్క రాములు, ధనగళ్ల యాదగిరి, గుర్రాల వెంకటేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం.. ఫోటోగ్రాఫర్లకు సంక్షేమ పథకాలను అందించాలి

### ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**ఇచ్చోడ అక్షిత న్యూస్:** ఫోటో వృత్తిలో మృతి చెందిన ఫోటోగ్రాఫర్లకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించి ఆదుకోవాలనీ ఇచ్చోడ డివిజన్ పోటో గ్రాఫర్, వీడియో గ్రాఫర్లు అన్నారు. అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలో బుదవారం ఫోటో గ్రాఫర్, వీడియోగ్రఫీ అసోసియేషన్ తరపున ప్రపంచ పోటో గ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఫోటోగ్రాఫర్ల జెండాను ఆవిష్కరించారు. కెమెరా సృష్టి కర్త లూయిస్ డగూరే చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల అధ్యక్షులు మచ్చ అజయ్, ఎర్రం మహేష్, వంశీకృష్ణ, గణేష్, గంగాధర్, రాహుల్, సతీష్, రాకేష్, బజార్ హత్నూర్, సిరికొండ మండలాల ఫోటోగ్రాఫర్లు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల లో స్మైల్ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** ఫోటోగ్రఫీ రంగానికి, సమాజానికి కళాకారులుగా సేవలు అందిస్తున్న ఫోటో మరియు వీడియో గ్రాఫర్లందరికీ "స్మైల్ ఫోటో ఌ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్" తరపున ముందస్తు 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు.

ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ --- మానవ భావోద్వేగాలను, జీవితంలోని తీపి జ్ఞాపకాలను, చరిత్రను కాల గర్భంలో కలిసిపోకుండా ఒక చట్రంలో భద్రపరిచే గొప్ప శక్తి ఫోటోగ్రఫీకి మాత్రమే ఉందన్నారు. క్షణాలను అమరత్వంగా మార్చే ప్రతి ఫోటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కష్టం ఎంతో అభినందనీయం.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ రోజు ఉదయం లహరి ఫంక్షన్ హాల్ వద్ద స్మైల్ ఫోటో ఌ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు

ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ గారిచే పతాకావిష్కరణ మరియు కేక్ కటింగ్ చేయడం జరిగింది

25 వసంతాలు పూర్తి చేసుకున్న సీనియర్ ఫోటోగ్రాఫర్లకు సన్మానం: ఫోటోగ్రఫీ రంగంలో దశాబ్దాలుగా విశేష సేవలు అందించిన సీనియర్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లకు ఘనంగా ఆత్మీయ సత్కారం.

ఈ కార్యక్రమంలో స్మైల్ ఫోటో ఌ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రాపల్లి శ్రీకాంత్ , ప్రధాన కార్యదర్శి నల్లగొండ దిలీప్, కోశాధికారి సజ్జనం సురేష్ , ఉపాధ్యక్షులు రాజూరి భరత్, సహాయ కార్యదర్శి కొత్త సంతోష్ మరియు కార్యవర్గ సభ్యులు మానాల నరేష్, ఆకునూరి రాజశేఖర్, బూర శామ్యూల్, సిరిగిరి రాజశేఖర్, తవుటీ విజయ్, కొండ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బీచుపల్లి ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి

### ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దాలి

### కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





**అలంపూర్, అక్షిత న్యూస్, ఆగస్టు 19:** బీచుపల్లి పుణ్యక్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి భక్తులకు మెరుగైన వసతులు, పరిశుభ్రమైన వాతావరణం, భద్రత కల్పించాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులను ఆదేశించారు.

బుధవారం ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి ఆంజనేయ స్వామి దేవస్థానాన్ని కలెక్టర్ సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న కలెక్టర్‌కు అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో, మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు కలెక్టర్‌ను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.

అనంతరం ఆలయ ఈ ఓ పురేందర్ బీచుపల్లి క్షేత్ర విశిష్టతను కలెక్టర్‌కు వివరించారు. ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన కలెక్టర్ భక్తులను ఆకట్టుకునేలా లైటింగ్, ఇతర అలంకరణలు చేపట్టాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో చెత్తాచెదారం, పందులు సంచరిస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేసి సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. భక్తుల భద్రత దృష్ట్యా అవసరమైన సూచికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మినీ పార్క్, ఫౌంటెన్‌ను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా నిర్వహించాలన్నారు. పరిసరాల్లోని ఫంక్షన్ హాళ్లు, హోటళ్లు నిబంధనలు, అవసరమైన ప్రమాణాల ప్రకారం నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిజాం కొండను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు అవసరమైన ప్రతిపాదనలను పర్యాటక శాఖకు పంపించినట్లు కలెక్టర్ తెలిపారు. నదీతీరంలో విధులు నిర్వహిస్తున్న గజ ఈతగాళ్లకు లైఫ్ జాకెట్లు, టార్చిలైట్లు, రక్షణ తాళ్లు, రెస్క్యూ బోట్ వంటి పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నరేష్, ఈఓ పురేందర్, పంచాయతీ కార్యదర్శి అరుణ, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప కొండను ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్,అక్షిత న్యూస్:** అయ్యప్ప కొండను అన్ని హంగులతో కూడిన ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. పద్మావతి కాలనీలోని అయ్యప్ప కొండపై ప్రసాద వితరణ కేంద్రం, పాకశాల నిర్మాణానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మహబూబ్‌నగర్ పట్టణంలోని అయ్యప్ప కొండపై వెలసిన అయ్యప్ప స్వామి దేవాలయానికి 29 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని ఎమ్మెల్యే తెలిపారు. ఆలయ కమిటీ ప్రతిపాదన మేరకు అన్న ప్రసాదాల వితరణతో పాటు వంటశాలకు అవసరమైన సౌకర్యాలతో రూ.50 లక్షలతో నిర్మించనున్న షెడ్‌కు శంకుస్థాపన చేసినట్లు వెల్లడించారు. అయ్యప్ప కొండ మహబూబ్‌నగర్ పట్టణానికి తలమానికంగా ఉందని, విశాలమైన ప్రాంగణం కలిగిన ఈ దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

రాబోయే రోజుల్లో పక్కా ప్రణాళికతో అయ్యప్ప కొండతో పాటు పరిసర ప్రాంతాలను కూడా ఒక ప్రధాన ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. మహబూబ్‌నగర్ పట్టణం, జిల్లా నుంచే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు తరలివచ్చి అయ్యప్ప స్వామిని దర్శించుకునేలా అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించడమే లక్ష్యమన్నారు. అదేవిధంగా అన్ని హంగులతో కూడిన కళ్యాణ మండపాన్ని ఏర్పాటు చేసి, అయ్యప్ప స్వామి భక్తులతో పాటు ఇతర ప్రజలు కూడా వివాహాలు, పుట్టినరోజులు, ఇతర శుభకార్యాలు నిర్వహించుకునేలా సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అయ్యప్ప కొండను మరింత అభివృద్ధి చేసి భక్తులకు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మాల మమత శ్రీనివాస్, , ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి , మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ జ్యోతి , నాయకులు మైత్రి యాదయ్య, గుండా మనోహర్, ప్రసాద్ సాగర్ ఇతర ప్రజాప్రతినిధులు మరియు ఆలయ కమిటీ అధ్యక్షులు భగవంతరావు, పాండురాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల అభివృద్ధికి చర్యలు

### జిల్లా కలెక్టర్ కె.హరిత






**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థులకు అందిస్తున్న బోధన, మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో గల ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో ఏర్పాటుచేసిన నిర్వహణ కమిటీ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాల గిరిజన పిల్లల భవిష్యత్తును బంగారుమయంగా మార్చే విద్యాలయమని తెలిపారు. విద్యార్థులు గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుండి ఎక్కువగా ఉన్నారని, స్టేట్ సిలబస్ నుండి సి.బి.ఎస్.ఈ. సిలబస్ కు మారే క్రమంలో కొంత ఇబ్బంది ఉంటుందని, విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో వారికి అర్థమయ్యే రీతిలో బోధించి ఆంగ్లంలో పట్టు సాధించేలా నాణ్యమైన విద్యను అందించాలని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు గైర్హాజరు కాకుండా అధ్యాపకులు పర్యవేక్షించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులకు అందుతున్న బోధన పై ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవాలని అన్నారు. విద్యార్థులకు మాతృభాష నుండి ఆంగ్ల మాధ్యమానికి సులభంగా మారేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని, నిరంతరంగా హాజరు పర్యవేక్షించాలని, వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని తెలిపారు. విద్యాలయంలో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని, తరగతిలో విద్యార్థికి అనారోగ్యం ఉండి, చదువుపై దృష్టి సారించలేకపోతున్న విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారం అందించాలని తెలిపారు. విద్యాలయం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, విద్యాలయ ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు, నిర్వహణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



### ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటో, వీడియో జర్నలిస్టులను

# సన్మానించిన కేంద్ర మంత్రి



**కరీంనగర్ అక్షిత బ్యూరో:** "ఫొటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు ఆక్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫొటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదు గత చరిత్రకు, వర్తమాన కాలానికి సాక్షి"అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కరీంనగర్ లోని ఆర్ అండ్ బి అతిథి గ్రుహంలో ఫోటో జర్నలిస్టులను ఘనంగా సన్మానించారు. అనంతరం కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం తదితరులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టుల సేవలను కొనియాడారు.

ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించు కుని ఫొటో, వీడియో జర్నలిస్టులందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు. వెయ్యి పదాలు చెప్పలేని భావాన్ని ఒక్క ఫొటో చెబుతుంది. లక్ష అక్షరాల సారాంశాన్ని ఒకే ఒక్క 'చిత్రం' ఆవిష్కరిస్తుంది. ఫొటో, వీడియో అంటే ఒక క్షణాన్ని మాత్రమే బంధించదు ఆ క్షణం వెనుక ఉన్న చరిత్రను బంధిస్తుంది. మనం మరచిపోయే ఎన్నో జ్ఞాపకాలను ఫొటో, వీడియో గ్రఫీ మన కోసం భద్రపరుస్తుంది. అందుకే ఫొటోగ్రాఫర్, వీడియో గ్రాఫర్ కెమెరా పట్టుకున్న వ్యక్తి మాత్రమే కాదు కాలానికి సాక్షులు కూడా.ప్రజాస్వామ్యంలో ప్రజలకు నిజాన్ని చూపించడం ఎంతో ముఖ్యం. మాలాంటి నాయకులు ప్రసంగిస్తారు ప్రభుత్వాలు నిర్ణయాలు తీసుకుంటాయి కానీ ఆ నిర్ణయాల ప్రభావాన్ని ప్రజల జీవితాల్లో కెమెరా ప్రపంచానికి చూపిస్తుంది. సభలో తీసిన ఒక ఫొటో, గ్రామంలో తీసిన ఒక ఫొటో, ప్రజల సమస్యను చూపించే ఒక ఫోటో--- ప్రభుత్వాలపై బాధ్యతను గుర్తు చేస్తాయి. ఒక ఫొటో, ఒక వీడియో ప్రభుత్వాన్ని ప్రశ్నించగలదు. చేసిన మంచి పనులకు వెన్నున్నుగా నిలిచే సాక్ష్యంగా నిలవగలదు. ఫొటోగ్రఫీ విమర్శించే శక్తి మాత్రమే కాదు మంచి పనిని గుర్తించే శక్తి కూడా. ఫొటోగ్రాఫర్‌కు, వీడియో గ్రాఫర్ కు కావాల్సింది కెమెరా మాత్రమే కాదు. "కెమెరా చేతిలో ఉండటం వేర కెమెరా వెనుక బాధ్యత ఉండటం వేరు. ఏది చిత్రీకరించాలి? ఏ క్షణాన్ని ప్రజలకు చూపించాలి బాధలో ఉన్న వ్యక్తి గౌరవాన్ని ఎలా కాపాడాలి నిజాన్ని వక్రీకరించకుండా ఎలా చూపించాలి..అనే అంశాలు చాలా ముఖ్యం. ముఖ్యంగా ఈ సోషల్ మీడియా యుగంలో మీపై మరింత బాధ్యత పెరిగింది. ఒక ఫొటో, ఒక బైట్ నిమిషాల్లో ప్రపంచమంతా చుట్టేస్తుంది. వైరల్ కావడం కంటే నిజం ముఖ్యమనే విషయాన్ని మర్చిపోవద్దు. ఏఐ యుగంలో ఫోటోలు, వీడియోల మార్ఫింగ్ పై అప్రమత్తంగా ఉండాలి. నిజం చెప్పాలంటే. మనం జీవితంలో ఎన్నో కోల్పోతాం. మనతో ఉన్న వాళ్లంతా ఏదో ఒకరోజు దూరమవుతారు. ఇల్లు, వయసు, ఊరు కూడా మారొచ్చు. కానీ ఫోటో మాత్రమే చెబుతుంది. "ఇదిగో ఒకప్పుడు మనం ఇలా ఉన్నాం"అని.

బాధాకరమేమంటే. దేశంలో జరుగుతున్న పరిణామాలన్నింటినీ తన కంటితో ప్రపంచానికి చూపించే ఫోటో, వీడియో జర్నలిస్టులు పడుతున్న బాధలు ఈ ప్రభుత్వానికి పట్టడం లేదు. ఉండటానికి ఇల్లు లేక, కుటుంబాన్ని పోషించుకోలేక, చాలీ చాలని జీతాలు నెట్టుకొస్తున్నరు. కొద్దిమంది మినహా చాలా మీడియా సంస్థల యాజమాన్యాలు వారిపట్ల చిన్నచూపు చూస్తున్నాయి.

ప్రభుత్వం సైతం వారిని ఆదుకోకపోవడం బాధాకరం. రోగమొచ్చి ఆసుపత్రిలో చేరితే చికిత్స చేసుకునే స్థోమత ఉండటం లేదు. వారికి ఇచ్చిన హెల్త్ కార్డులు పని చేయడం లేదు. వారికి కనీస వేతనాల్లేవు. ఉద్యోగ భద్రత లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి. ఉద్యోగ భద్రత కల్పించడంతోపాటు కనీస వేతనాలను అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. అట్లాగే వారికి ఇండ్ల స్థలాలతోపాటు ఇండ్లను కూడా కట్టించి ఇవ్వాలని, ఆర్ధికంగా ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా.

ప్రజలకు మంచి చేసేందుకు పాటుపడుతున్న ఫొటో, వీడియో జర్నలిస్టులకు నేనెప్పుడూ అండగా ఉంటా. నాకు చేతనైనంత మేరకు సాయం చేస్తా. ఈసారి తెలంగాణలో రాబోయేది బీజేపీ ప్రభుత్వమే. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లకు ఇళ్ల స్థలాలు ఇవ్వడమే కాదు, ఇండ్లు కూడా నిర్మించి ఇస్తాం. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏ జబ్బు వచ్చినా ఉచితంగా చికిత్స చేసుకునేలా హెల్త్ కార్డులిస్తాం. వారికి కనీస వేతనాలుసహా జీవన ప్రమాణాల మెరుగు కోసం అవసమైన అన్ని చర్యలూ తీసుకుంటామని హామీ ఇస్తున్నా అని అన్నారు



# చౌటుప్పల్‌లో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

### ఫోటోగ్రఫీ జ్ఞాపకాలను సజీవంగా నిలిపే ఒక అద్భుతమైన కళ...

### ఫొటో అండ్ వీడియో గ్రాఫర్ మండల అధ్యక్షులు సుక్క స్వామి




**చౌటుప్పల్ /అక్షిత న్యూస్:** ఫోటోగ్రఫీ జ్ఞాపకాలను సజీవంగా నిలిపే ఒక అద్భుతమైన కళ అని చౌటుప్పల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడు సుక్క స్వామి అన్నారు. యాదాద్రి జిల్లా,చౌటుప్పల్ మండలం ఫోటో వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ మండల అధ్యక్షుడు సుక్క స్వామి హాజరై ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ లతో కలిసి జెండా ఆవిష్కరణ చేసి, కెమెరా సృష్టికర్త థాయిస్ దాకురే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఫోటో అండ్ వీడియో గ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఫోటోగ్రఫీ అనేది జ్ఞాపకాలను సజీవంగా నిలిపే ఒక అద్భుతమైన కళ అని పేర్కొన్నారు. ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి థాయిష్ దాకురే అని వారు చేసిన కృషి అని ఆయన చేసిన గొప్పతనాన్ని కొనియాడారు. సమాజంలోని వాస్తవ పరిస్థితులను తమ కెమెరా కళ్ళ తో ప్రపంచానికి పరిచయం చేస్తున్న ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సేవలు ఎంతో విలువైనవని తెలిపారు. ఒక చిత్రం కోట్ల మాటలు మాట్లాడుతుంది, ఒక చిత్రం వేల ప్రశ్నలు సంధిస్తుంది, ఒక చిత్రం లక్షల సమాధానాలకు సమానమని ఫోటోగ్రాఫర్ల గొప్పతనాన్ని ఈ సందర్భంగా కొనియాడారు. అనంతరం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్లు పట్టణ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి లోని పేషెంట్లకు పండ్లు,బ్రేడ్స్ పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కాటం రాజు, జిల్లా సలహాదారుడు విశ్వనాథ్ చంద్రశేఖర్,జిల్లా గౌరవ సలహాదారుడు రవీందర్, చౌటుప్పల్ మండలం ప్రధాన కార్యదర్శి వనం రుషి, కోశాధికారి రోషణ గారి రాఘవేంద్ర గౌడ్, ఉపాధ్యక్షులు ఎర్ర శివ, వరికుప్పల మహేష్, పల్లెర్ల సుజిక్,చౌటుప్పల్ మాజీ అధ్యక్షులు తోర్పునూరి సాయిలు గౌడ్, సీనియర్ ఫోటోగ్రాఫర్లు చింతల గణేష్, కందగట్ల కృష్ణ, మెట్టు రామచంద్ర రెడ్డి, జక్కా చలమందరెడ్డి, ప్రచార కార్యదర్శి పగడాల శంకర్, కార్యవర్గ సభ్యులు మలిగే రవి, పగిళ్ల మహేష్, దాకోజి నాని, జాజుల రామకృష్ణ, పెడకంటి నాగేందర్, సంతోష్, ప్రవీణ్, రమేష్, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మూర్‌లో ఉచిత ఆర్థోపెడిక్ స్పెషల్ కన్సల్టేషన్




**ఆర్మూర్,అక్షిత ప్రతినిధి:** సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆర్మూర్ పట్టణంలో ప్రత్యేక ఆర్థోపెడిక్ వైద్య సేవలు అందించేందుకు ఉచిత స్పెషల్ కన్సల్టేషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి నెల 3వ బుధవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఆర్మూర్‌లోని అపర్ణ హాస్పిటల్‌లో ఈ ప్రత్యేక వైద్య సలహా కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కన్సల్టేషన్‌లో యశోద హాస్పిటల్స్‌కు చెందిన ఆర్థోపెడిక్ స్పెషలిస్ట్ డాక్టర్ సుశీల్ రావు సంకినేని,ఎమ్ఎస్(ఆర్థో), ఢిల్లీ వైద్య సలహాలు అందించనున్నారు. రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్, భుజం--మోకాలి మార్పిడి, మోకాళ్ల కీ-హోల్ సర్జరీ, లిగమెంట్ గాయాలు, భుజం గూడు తప్పడం, కండరాల చిరిగిన సమస్యలు, కార్టిలేజ్ సర్జరీ, స్పైనల్ సమస్యలు తదితర ఆర్థోపెడిక్ సమస్యలపై నిపుణుల సలహాలు అందుబాటులో ఉంటాయి. డాక్టర్ సుశీల్ రావు షోల్డర్ సర్జరీ (ఫ్రాన్స్), ఆర్త్రోస్కోపీ అండ్ కార్టిలేజ్ సర్జరీ (ఇటలీ), హిప్ అండ్ నీ ఆర్త్రోప్లాస్టీ (ఆస్ట్రేలియా), హిప్ ఆర్త్రోస్కోపీ (ఫ్రాన్స్) తదితర విభాగాల్లో ఫెలోషిప్‌లు పూర్తి చేసిన నిపుణుడిగా నిర్వాహకులు తెలిపారు. ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ ఉచిత స్పెషల్ కన్సల్టేషన్‌ను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. అపాయింట్‌మెంట్ కోసం 852 090 8991, 915 402 9776, సంప్రదించాలని కోరారు.

## పేకాట స్థావరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసుల ఆకస్మిక దాడి

### ఆరుగురిపై కేసు నమోదు.. రూ.9,000 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 52 పేకముక్కలు స్వాధీనం

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు టాస్క్‌ఫోర్స్ సీఐ నటేష్



**రాజన్న సిరిసిల్ల అక్షిత బ్యూరో:** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పేకాట స్థావరాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆర్టీసీ కార్ వాషింగ్ సెంటర్ వద్ద ఓ ఇంట్లో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం రాత్రి పోలీసులు దాడి చేశారు.

టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ అనిల్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, పట్టణ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.9వేల నగదు, ఆరు మొబైల్ ఫోన్లు, పేకముక్కలు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితులను, స్వాధీనం చేసుకున్న సామగ్రిని సిరిసిల్ల పట్టణ పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా కేసు నమోదు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ నటేష్ తెలిపారు.

**నిందితుల వివరాలు**

వొల్లాల రమేష్ సర్దార్‌నగర్, సిరిసిల్లపెరాల కరుణాకర్ రావు తండ్రి గోపాల్ రావు, హుజురాబాద్మమిలికొండ నర్సయ్య పోతిరెడ్డిపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలంముత్యాల అఖిల్ కోరుట్ల బస్టాండ్ సమీపం, వేములవాడ మెరుగు లక్ష్మణ్ పల్లె నిజామాబాద్, కోనరావుపేట మండలం గుండా సంతోష్ వెంకంపేట, సిరిసిల్లజిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం తదితర అసాంఘికకార్యకలాపాలకు పాల్పడినా, వాటికి స్థావరాలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తప్పవని టాస్క్‌ఫోర్స్ సీఐ నటేష్ హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రజలకు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేసి పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.

## ఎన్నికల హామీల అమలులో కాంగ్రెస్ విఫలం: బీజేపీ నాయకులు

### మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి, మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలి:బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య



**చిన్నంబావి, అక్షిత న్యూస్:** చిన్నంబావి మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్నమల్లయ్య, విమర్శించారు.మహిళలు, వికలాంగులు, వితంతువులకు హామీ ఇచ్చిన ఆర్థిక సాయాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేవాదాయ భూముల సర్వే చేపట్టడంతో పాటు మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి, మహిళలకు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలని కోరారు. గోపాల్‌దిన్నె రిజర్వాయర్ నుంచి రైతులకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. శ్రీశైలం నిర్వాసితులకు 98 జీవో ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సమస్యలను పరిష్కరించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య,జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గ కురుమయ్య, సత్యనారాయణ మండల బిజెపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## వరల్డ్ కరాటే పోటీలో ప్రతిభ కనబరిచిన ఎంఎస్ పాష




**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చెన్నైలో సెంట్ థామస్ డిగ్రీ కళాశాల ఇండోర్ స్టేడియంలో ఇటీవల సమస్త ఫౌండర్ బాలు మురుగన్ అధ్యక్షతన సమస్త వరల్డ్ గిన్నిస్ రికార్డ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఇందులో దాదాపు భారతదేశం నుండి అన్ని రాష్ట్రాల నుండి మరి యు 8 దేశాల నుండి దాదాపు 1100 మంది కరాటే క్రీడాకా రులు వారి వారి ప్రతిభను చాటుకోవడానికి హాజర్ కావడం జరిగింది. ఇందులో తెలంగాణ రాష్ట్రాం సిద్దిపేట జిల్లా చేర్యాల ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మరియు కరాటే రాష్ట్ర చీఫ్ కోచ్ డాక్టర్ మొహమ్మద్ సాజిద్ పాషా (బ్లాక్ బెల్ట్ ఆరవ డాన్)కి సీనియర్స్ క్యాటగిరిలో, అలాగే సిద్దిపేటకు చెందిన జూనియర్ గర్ల్స్ విభాగంలో ఆస్మా తరానుం, అరిబా హునేన్ లకు జూనియర్, కిడ్స్ విభాగంలో మిర్జా అబ్దుల్ ఆహాద్ కు వరల్డ్ గిన్నిస్ రికార్డు కైవసం చేసుకోవడం జరిగింది. ఈ సంద ర్భంగా పాష కు సిద్దిపేట జిల్లాకు చెందిన పలువురు విద్యావేత్తలు, రాజకీయవేత్తలు, ఉపాధ్యాయులు ప్రశంసాలను అందజేశారు.

## చేర్యాలలో ఘనంగా ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా బుధవారం చేర్యాల మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా జెండా ఆవిష్కరించారు. అనంతరం అసోసియేషన్ సభ్యులు ఫోటోగ్రఫీ యూనియన్ ఐక్యత వర్ధిల్లాలి అంటూ, చేర్యాల పట్టణ మెయిన్ రోడ్ పై భారీగా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల ఫోటో అండ్ వీడియోగ్రఫీ అధ్యక్షులు లింగంపల్లి బాబు, ఉపాధ్యక్షులు వల్లూరు విజయకుమార్, కార్యదర్శి మెడబోయిన లింగం, సహాయక కార్యదర్శి మాదాసు నరసింగరావు, కార్యవర్గ సభ్యులు తాటికొండ సుభాచారి, కుంటి ఉదయ్ కుమార్, యాట మహేష్, మరియు యూనియన్ సీనియర్, జూనియర్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటు ఘటనలపై వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



**వనపర్తి అక్షిత ప్రతినిధి:** పాము కాటుకు గురైన వారికి సకాలంలో మెరుగైన వైద్యం అందించి, జిల్లాలో పాము కాటు కారణంగా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వైద్యాధికారులు పూర్తి అప్రమత్తతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కొత్తకోట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి పలు అంశాలపై వైద్య అధికారులతో సమీక్షించారు. కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ఆసుపత్రిలో యాంటీ స్నేక్ వెనం(పాము కాటు మందు), కుక్క కాటు మందుల లభ్యత, నిల్వలను పరిశీలించారు. ఇప్పటివరకు ఎన్ని పాము కాటు కేసులకు మందులను వినియోగించారు, వాటి వివరాలను నివేదిక రూపంలో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల మదనాపూర్ మండలంలో జరిగిన పాము కాటు ఘటనపై వైద్యాధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాము కాటుకు గురైన వ్యక్తి ఆసుపత్రికి వచ్చిన వెంటనే పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన మేరకు పాము కాటు మందు అందిస్తూ సకాలంలో చికిత్స అందించాలని సూచించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో పాము, కుక్క కాటు మందుల లభ్యత, నిల్వలు, వినియోగంపై సమగ్ర నివేదికను సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. పాము కాటు ఘటనల్లో నిర్లక్ష్యం కారణంగా ప్రాణనష్టం జరగకుండా వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ఆసుపత్రిలో గర్భిణులకు అందుతున్న వైద్య సేవలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి గర్భిణికి హిమోగ్లోబిన్ పరీక్ష నిర్వహించి రక్తహీనత ఉన్న వారిని గుర్తించాలని ఆదేశించారు. రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణులకు అవసరమైన మందులు, మెరుగైన వైద్యం అందిస్తూ వారి ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి కి వచ్చిన గర్భిణి పార్వతితో కలెక్టర్ మాట్లాడి ఆమె ఆరోగ్య పరిస్థితి, ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గర్భిణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.

**10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

కొత్తకోటలోని జెడ్పీహెచ్ఎస్ ఉర్దూ మీడియం పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. 10వ తరగతి విద్యార్థుల్లో ఫిజిక్స్, ఇంగ్లీష్, గణితంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఎస్‌సీ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారా అనే విషయాన్ని కూడా ఆరా తీశారు. ఫిజిక్స్, ఇంగ్లీష్, గణితంలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి విద్యా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధిస్తూ, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రత్యేక తరగతులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అనే విషయాన్ని ఎంఈఓ నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పదో తరగతి విద్యార్థులు పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆర్డీవో సుబ్రహ్మణ్యం, నీటి పారుదల శాఖ అధికారులు డిప్యూటీ సీ ఈ వెంకట్ రెడ్డి, ఎస్ ఈ చంద్రశేఖర్, జడ్పీ సీఈవో యాదయ్య, డి ఎం హెచ్ ఓ భాస్కర్ నాయక్, ఇతర అధికారులు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ప్రభుత్వ బడిపై పెరిగిన నమ్మకం

### బడిబాటతో 68 మంది విద్యార్థుల చేరిక

### గ్రామపంచాయతీ సహకారంతో విద్యా వాలంటీర్ నియామకం

### డిజిటల్ తరగతులతో ఆకట్టుకుంటున్న బోధన

**నిర్మల్ అక్షిత బ్యూరో, ఆగస్టు 19:** ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలంటే విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొనేవారు. బురద రోడ్లను దాటుకుంటూ ఇతర గ్రామాలకు వెళ్లి విద్యనభ్యసించాల్సిన పరిస్థితులు ఉండేవి. అయితే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం ప్రభుత్వం ప్రభుత్వ విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారిస్తూ పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యాబోధనలో అనేక మార్పులు తీసుకొస్తోంది. దీంతో ప్రభుత్వ బడులపై తల్లిదండ్రులు, విద్యార్థుల్లో నమ్మకం క్రమంగా పెరుగుతోంది. నిర్మల్ జిల్లా భైంసా మండలం పాంగ్రి గ్రామంలోని మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల ఇందుకు చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. గ్రామ సర్పంచ్ జె. ఆకాష్, ఉప సర్పంచ్ జె. నాగేందర్ సహకారంతో నిర్వహించిన బడిబాట కార్యక్రమం ద్వారా పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను 68 మందికి పెంచారు. ప్రస్తుతం పాఠశాలలో ఇద్దరు ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తుండగా, విద్యార్థులకు మరింత మెరుగైన విద్య అందించాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ సహకారంతో ఒక విద్యా వాలంటీర్‌ను కూడా ఏర్పాటు చేశారు.




**సొంత ఖర్చుతో పాఠశాల గేటు నిర్మాణం**

పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న గ్రామ సర్పంచ్ జె. ఆకాష్ తన సొంత ఖర్చుతో పాఠశాలకు గేటును నిర్మించడం విశేషం. అలాగే ప్రభుత్వం చేపట్టిన 'మన ఊరు--మన బడి' కార్యక్రమం ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడ్డాయి. పాఠశాల ఆవరణ గోడలపై అక్షరాలు, అంకెలు, వివిధ విద్యాబోధనకు సంబంధించిన చిత్రాలను ఏర్పాటు చేసి విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పాఠాలు బోధిస్తున్నారు.

**డిజిటల్ తరగతులతో ఆసక్తికర బోధన**

తరగతి గదుల్లోనూ అక్షరాలు, చిత్రాలతో కూడిన విద్యా బొమ్మలను ఏర్పాటు చేశారు. డిజిటల్ తరగతుల ద్వారా టీవీ స్క్రీన్‌పై పాఠ్యాంశాలను దృశ్యరూపంలో బోధిస్తుండటంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠాలను నేర్చుకుంటున్నారు. సాంకేతికతను విద్యతో అనుసంధానం చేయడం వల్ల పిల్లల్లో చదువుపై ఆసక్తి మరింత పెరుగుతోందని ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.

**ప్రతిరోజూ పాఠశాలను పరిశీలిస్తున్న పాలకవర్గం**

గ్రామ సర్పంచ్ జె. ఆకాష్ ప్రతిరోజూ పాఠశాలను సందర్శిస్తూ విద్యార్థులకు అందుతున్న బోధన, పాఠశాల నిర్వహణ తీరును పరిశీలిస్తున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, వంటగది పరిశుభ్రత తదితర అంశాలను కూడా ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జె. ఆకాష్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాల తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి విద్యారంగంపై ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధికి గ్రామపంచాయతీ అందిస్తున్న సహకారానికి ప్రధానోపాధ్యాయుడు పి. సురేందర్, ఉపాధ్యాయులు మనోహర్, యోగిత, నరేష్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామపంచాయతీ సహకారం పాఠశాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె. ఆకాష్, ఉప సర్పంచ్ జె. నాగేందర్, నాగురావు, వార్డు సభ్యులు సి. సాయన్న, కె. శంకర్, చంపత్ పటేల్, ప్రధానో పాధ్యాయుడు పి. సురేందర్, ఉపాధ్యాయులు మనోహర్, యోగిత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమర్థవంతంగా పనిచేయాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



**మహబూబ్ నగర్,అక్షిత ప్రతినిధి:** హాస్టల్ విద్యార్థుల సంక్షేమం, విద్యా ప్రమాణాల మెరుగుదలకు సమర్థవంతంగా పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి ఎస్.సి.,ఎస్.టి.,బి.సి.,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు,ఆర్.సి.ఓ లు,గురుకుల పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, డి.ఈ.ఓ,కె.జి.బి.వి స్పెషల్ ఆఫీసర్ లు,హాస్టల్ వార్డెన్‌లతో వెబెక్స్ సమావేశం నిర్వహించి పెండింగ్ పనులు,పరిశుభ్రతపై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మాట్లాడుతూ హాస్టళ్లలో విద్యార్థులకు "ఇల్లు దూరమైనా ఇంటి వాతావరణం" కల్పించే విధంగా హాస్టల్ వెల్ఫేర్ అధికారులు పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా దూర ప్రాంతాల నుంచి విద్య కోసం వచ్చే విద్యార్థులకు సురక్షితమైన వసతి, నాణ్యమైన భోజనం, పరిశుభ్రమైన వాతావరణం, ఆరోగ్య సంరక్షణ మరియు విద్యా సౌకర్యాలు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని అన్నారు

హాస్టళ్లలో భవనాలు, గదులు, విద్యుత్, ఫర్నిచర్, మరుగుదొడ్లు, తాగునీరు, వంటశాల తదితర మౌలిక వసతులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. పారిశుధ్యం, పరిశుభ్రత, పచ్చదనం, విద్యార్థుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. అవసరమైన చిన్న, పెద్ద మరమ్మతుల విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు

విద్యార్థులకు ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, దుస్తులు, బెడ్డింగ్, ట్రంక్ బాక్సులు, ప్లేట్లు, గ్లాసులు మరియు ఇతర అవసరమైన సామగ్రి సకాలంలో పంపిణీ చేయాలి. సామగ్రి పంపిణీలో ఎలాంటి కొరత లేకుండా రికార్డులను సక్రమంగా నిర్వహించాలి.

విద్యార్థుల విద్యా పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పాఠశాల హాజరు, పరీక్షల ఫలితాలు, మార్కుల పురోగతిని పర్యవేక్షించాలని అన్నారు

. రాత్రి సమయంలో అవసరమైన కోచింగ్ అందించడం, చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం, 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు

హాస్టళ్లో నాణ్యమైన, తాజా మరియు నిర్ణీత మెనూ ప్రకారం భోజనం అందేలా చూడాలి. మెస్ కమిటీని ఏర్పాటు చేసి, మెనూను నోటీస్ బోర్డుపై ప్రదర్శించాలి. వంటకు అవసరమైన సరుకుల జారీ, స్టాక్ నిర్వహణ, భోజన నాణ్యతను అధికారులు నిరంతరం తనిఖీ చేయాలని ఆదేశించారు

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు హెల్త్ కార్డులు, క్రమం తప్పని వైద్య పరీక్షలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచాలి. అనారోగ్యానికి గురైన విద్యార్థులను సమీప ప్రభుత్వ ఆసుపత్రి/వైద్య కేంద్రానికి తీసుకెళ్లి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు

అలాగే విద్యార్థుల హాజరు, సిబ్బంది హాజరు, స్టాక్, నగదు, బిల్లులు, సందర్శకులు, మూవ్మెంట్, ఫిర్యాదులు తదితర అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ పారదర్శకతను పాటించాలని అన్నారు

. తనిఖీ అధికారుల సూచనలను నమోదు చేసి, వాటిపై తీసుకున్న చర్యలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను తెలుసుకునేందుకు ప్రతి త్రైమాసికం తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి, విద్యార్థుల చదువు, ఆరోగ్యం, ప్రవర్తన , సంక్షేమంపై తల్లిదండ్రులతో చర్చించాలి. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం క్రీడలు, సాంస్కృతిక, ఇతర సహపాఠ్య కార్యక్రమాలను ప్రోత్సహించాలని సూచించారు హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఈపాస్, ఈ హాస్టల్ వంటి ఆన్లైన్ వ్యవస్థల్లో విద్యార్థుల వివరాలు, హాజరు, స్టాక్, బిల్లులు తదితర సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేసి, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన విద్యార్థులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా పురోగతి, సమగ్ర సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రతి హాస్టల్ వెల్ఫేర్ అధికారి బాధ్యతాయుతంగా, పారదర్శకంగా మరియు మానవతా దృక్పథంతో విధులు నిర్వహించాలని సూచించారు. హాస్టల్ పరిసరాల్లో పరిశుభ్రత, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి హాస్టల్ విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు.

హాస్టల్ లోపల మరియు హాస్టల్ చుట్టూ 100 మీటర్ల పరిధిలో ఎలాంటి పిచ్చి మొక్కలు, పొదలు, ఎండిపోయిన/పనికిరాని చెట్లు, చెత్తాచెదారం లేకుండా ప్రతిరోజూ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలి. పెరిగిన పొదలు, ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలు మరియు ఎండిపోయిన చెట్లను తొలగించి, పరిసరాలను శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు

అదేవిధంగా హాస్టల్లోని డ్రైనేజీ వ్యవస్థను పూర్తిగా శుభ్రంగా,ఉంచాలని, డ్రైనేజీల్లో చెత్త, మట్టి, మురుగు పేరుకుపోకుండా క్రమం తప్పకుండా శుభ్రం చేయాలి. ఎక్కడా మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు

వర్షాకాలంలో నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని అన్నారు

హాస్టల్ భవనాలు, గదులు, వంటశాల, మరుగుదొడ్లు, తాగునీటి ప్రదేశాలు, పరిసరాలు,100 మీటర్ల చుట్టుపక్కల ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ పారిశుధ్య ప్రమాణాలను పాటించాలని అన్నారు

దోమలు, ఈగలు మరియు ఇతర కీటకాలు పెరగకుండా అవసరమైన ఫాగింగ్, యాంటీ-లార్వా ఇతర పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు

విద్యార్థుల ఆరోగ్యం, భద్రతకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా హాస్టల్ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా, మురుగునీరు నిల్వ లేకుండా, పొదలు, వ్యర్థ చెట్లు లేకుండా ప్రతిరోజూ తనిఖీ నిర్వహించాలి.

హాస్టల్ వెల్ఫేర్ అధికారులు ఈ అంశాలను తమ రోజువారీ పర్యవేక్షణలో ముఖ్యమైన అంశంగా తీసుకుని, అవసరమైన చర్యలను వెంటనే చేపట్టి, హాస్టల్ విద్యార్థులకు పరిశుభ్రమైన మరియు సురక్షితమైన వాతావరణం కల్పించాలని సూచించారు.

# కావలి సత్యము పొలంపట్టా పాస్‌బుక్ పోయింది

### ముకురాల,పరిసర గ్రామాలలో దొరికిన వారు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి






**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి మండలం ముకురాల గ్రామానికి చెందిన కావలి సత్యముకు సంబంధించిన పొలంపట్టా పాస్‌బుక్ పోయింది.బాధితుడు తెలిపిన పాస్‌బుక్‌లోని వివరాల ప్రకారం కావలి సత్యం తండ్రి పేరు మల్లయ్య.పాస్‌బుక్ ఖాతానంబర్ 710గా ఉంది. టీనంబర్,ఎ03060160528 పాస్‌బుక్ ఎక్కడో పోయినట్లు,ఎవరికైనా దొరికితే దానిని భద్రంగా ఉంచికావలిసత్యముకు,లేదా పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని కావలి సత్యం,కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

పాస్‌బుక్‌ను దుర్వినియోగం చేయకుండా,దొరికిన వారు సమీప పోలీస్‌స్టేషన్ లేదా సంబంధిత వ్యక్తులకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రభుత్వ సేవల్లో పట్టాదారు పాస్‌బుక్‌కు సంబంధించి డూప్లికేట్ మాత్రం తమ దగ్గరఅందుబాటులో ఉంది అని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. పొలంపట్టాపాస్ బుక్‌ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించాలని కోరారు 63015653790,9100663571,9959453790.

## శభాష్ గూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీ ఎన్నిక



**చేర్యాల అక్షిత ప్రతినిధి:** చేర్యాల మండలంలో ని శభాష్ గూడెం గ్రామంలో జనగామ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం, చేర్యాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజ మల్లేశం ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ గ్రామ శాఖ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ అధ్యక్షులుగా యామ సిద్దులు, గౌరవ అధ్యక్షునిగా శ్రీరాముల ఉప్పలయ్య, ఉపాధ్యక్షులుగా గంగి బాబు, ప్రధాన కార్యదర్శిగా సుంకోజు నరసింహ చారి, కోశాధికారి మేకల రాజు, కార్యదర్శిగా కుమ్మరి తిరుపతి, గాడి పల్లి నరసింహులు,ఏదుల సత్తయ్య,జనరల్ సెక్రెటరీ ఆకుల ఎల్లం, ముఖ్య సలహాదారుడు రాజపేట జాన్, కమిటీ సభ్యులుగా బోదాసు ఆంజనేయులు, ఏదుల చిన్న కనకయ్య,దాసరి శ్రీశైలం,చీకోటి నరసింహులు,గజ్జి ఆంజనేయులు,గంగి నాగరాజు రాజపేట రాజు,కుమ్మరి ఎల్లేష్ పుల్లంపల్లి నవీన్,కుమ్మరి వెంకటేష్,బోదాసు బిక్షపతి గాంధాల నరేందర్,ఏదుల శ్రీకాంత్, ఉల్లంపల్లి నరేష్ బోదాసు మమత,ఆకుల సుగుణ,రాజపేట జయ,బోధసు ఆంజనేయులు, శ్రీరాముల యాదగిరి, కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. ఈ సందర్భంగా మంజ మల్లేశం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తూ,పార్టీ సిద్ధాంతాలను, కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నూతనంగా ఎన్నికైన గ్రామ కమిటీ సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మాజీ చైర్మన్ ఆడపు చంద్రయ్య, జిల్లా డిసిసి అధ్యక్షులు పి ఆగం రెడ్డి, కొండపోచమ్మ చైర్మన్ గూడెం మహేష్,జనగామ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అందే నాని బాబు, జిల్లా సోషల్ మీడియా కో కన్వీనర్ తాటికొండ సదానందం,చింతల మల్లేశం,మంతపురి భూమయ్య,చీకోటి నరసింహులు, నాగపురి గ్రామ శాఖ అధ్యక్షుడు చెన్నమల బాబు,తాళ్లపల్లి నరసయ్య, బైతి శ్రీశైలం,లింగంపల్లి బాబు, చిన్నమల్ల ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

## ఒక మంచి ఫోటో వెయ్యి పదాల భావనతో సమానం: సంకేపల్లి రఘునందన్ రెడ్డి



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సమాజంలోని మార్పులను, ప్రకృతి అద్భుతాలను, మానవ జీవితంలోని భావోద్వేగాలను భవిష్యత్ తరాలకు అందించడంలో ఫోటోగ్రాఫర్ల పాత్ర అనితరసాధ్యమైనదని తిరుమలగిరి మున్సిపల్ చైర్మన్, ఫోటోగ్రాఫర్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి కొనియాడారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఫోటోగ్రాఫర్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, జెండా ఆవిష్కరణ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ.. ఒక మంచి ఫోటో వేయి పదాల భావాన్ని క్షణాల్లో వ్యక్తపరుస్తుందని అన్నారు. ప్రాణాలకు తెగించి, యుద్ధ రంగాలు, ప్రమాదకర పరిస్థితుల్లో నిజాలను ప్రపంచానికి చూపే ప్రెస్ ఫోటోగ్రాఫర్ల శ్రమ ఎంతో అభినందనీయమన్నారు. ఫోటోగ్రఫీ కళకు జీవితాన్ని అంకితం చేసిన కళాకారులందరికీ ఆయన హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు యాదగిరి, ప్రతినిధులు సుధీర్, నరేష్ గౌడ్, పరుషరాములు, అర్జున్, అశోక్, సన్నీ, కిష్టు నాయక్, లాలూ, గంగాధర్, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## పిరిగే కుర్మయ్య మృతుడికి నివాళులు



**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** పిరిగే కుర్మయ్య తండ్రి పిరిగే గోవింద్ అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న లింగాల మేజర్ గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ పూజారి ఈశ్వరమ్మ బుడ్డయ్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇందిరమ్మ , పోలమంగమ్మ , మల్లేష్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. మృతుడి కుటుంబానికి మనోధైర్యం కలగాలని, వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాము.

## గంగారం తండాలో ఘనంగా గృహప్రవేశం.. పెండింగ్ ఇళ్ల నిర్మాణాలపై అధికారుల పరిశీలన



**మహేశ్వరం, అక్షిత ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా, గంగారం గ్రామ పంచాయతీ పరిధిలోని గంగారం తండాలో నూతనంగా నిర్మించిన మునావత్ హోని, శంకర్ దంపతుల ఇంద్రమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శారదమ్మ, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, హౌసింగ్ అధికారి వెంకటేశ్వర్లు హాజరయ్యారు. గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో అధికారులు నూతన ఇంటికి రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గంగారం తండాలో పెండింగ్‌లో ఉన్న పలు ఇళ్ల నిర్మాణాలను అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శారదమ్మ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇంటి కలను సాకారం చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. గంగారం గ్రామపంచాయతీ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, విలేజ్ సెక్రటరీ మహేష్, వార్డు సభ్యులు ఎం. మోహన్, దేవా, ధర్మ, జ్యోతి, గోపి, రజిత, రాజు, ఎం. రవి, మునావత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరిగి విధుల్లోకి తీసుకోండి

### ఎంపీడీవో, ఏపీవో కు ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన బాలరాజు, రామన్నపేట పట్టణానికి చెందిన చెరుకు సత్యనారాయణ గతంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేశారు. 2006 నుంచి 2019 వరకు విధులు నిర్వహించిన తమను జాబ్‌కార్డుల్లో పనిదినాలు 10 శాతానికి తగ్గిన కారణంగా విధుల నుంచి తొలగించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా తిరిగి పనిచేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు, ఏపీవో వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. గతంలో సుమారు 13 సంవత్సరాల పాటు అందించిన సేవలు, తమకు ఉన్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం అమలులో తమ అనుభవాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు.

## రైతుల ఆదాయం పెంచేందుకు ఉద్యానవన పంటల

# సాగును ప్రోత్సహించాలి

### ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి



**దేవరకద్ర ,అక్షిత న్యూస్ :** రైతుల ఆదాయం పెంచడంతో పాటు నీటి వనరులు, భూసారాన్ని పరిరక్షించేందుకు ఉద్యానవన, తక్కువ నీటి వినియోగ పంటల సాగును ప్రోత్సహించాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం భూత్పూర్ మండలం శేరిపల్లి గ్రామంలో జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖల ఆధ్వర్యంలో రైతులకు, గ్రామ సర్పంచ్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్ సి.ఎం.డి జితేష్ పాటిల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్ నినో ప్రభావం వల్ల వాతావరణ పరిస్థితులు మారి వర్షాభావం ఏర్పడుతున్నందున వరికి ప్రత్యామ్నాయంగా కూరగాయలు, ఆయిల్‌పామ్, చిరు ధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజలు తదితర పంటల సాగుపై రైతులకు అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పంటల మార్పిడి, ఆధునిక సాగు పద్ధతులను రైతులు అవలంబించాలని సూచించారు. తక్కువ వర్షపాతం, భవిష్యత్ వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో అధిక ఆదాయం ఇచ్చే పంటలను ఎంచుకోవాలన్నారు. రైతులకు నాణ్యమైన కూరగాయల నారు, విత్తనాలు, మల్చింగ్, పందిళ్ల సాగు వంటి సదుపాయాలను ప్రభుత్వం అందిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు సమూహాలుగా ఏర్పడి సాగు వివరాలను ఉద్యానవన శాఖకు అందిస్తే అవసరమైన నారును తెప్పించి అందించే అవకాశం ఉందన్నారు. ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాలని, కొత్తకోట సమీపంలోని శంకరెడ్డిపల్లిలో నిర్మిస్తున్న ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ అందుబాటులోకి వస్తే మార్కెటింగ్ సమస్యలు తగ్గుతాయని పేర్కొన్నారు. రైతులకు సబ్సిడీలు త్వరగా మంజూరు చేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా దేవరకద్ర నియోజకవర్గంలోని గ్రామాల్లో తక్కువ వోల్టేజీ, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ తీగలు తదితర సమస్యలను పరిష్కరించాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారి టి.జి.ఎస్.పి.డి.సి.ఎల్. సి.ఎం డి. జితేష్ పాటిల్ ను కోరారు. అలాగే బూత్‌పూర్‌లో విద్యుత్ సబ్‌డివిజన్ కార్యాలయంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్ల మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తొలుత, కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి, సి. ఎం .డి జితేష్ పాటిల్ తో కలిసి శేరిపల్లి రైతులు వీరస్వామి, లక్ష్మయ్య సాగు చేస్తున్న కాకరకాయ, చిక్కుడుకాయ తోటలను పరిశీలించారు. రైతులు ఎకరాకు సుమారు రూ.20 వేల పెట్టుబడితో సాగు చేస్తున్నామని, అనుకూల దిగుబడి వస్తే మూడు నెలల్లో సుమారు రూ.2 లక్షల ఆదాయం వచ్చే అవకాశం ఉందని వివరించారు. అనంతరం ఉద్యానవన శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించి సాగు ఉపకరణాలు, తేనె ఉత్పత్తులు, రైతులకు అందించనున్న కూరగాయల నారును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భూత్పూర్ మున్సిపల్ చైర్మన్ బాలకోటి, వ్యవసాయ శాఖ అధికారి గోవింద్ నాయక్, గ్రామ సర్పంచ్‌లు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అభిమాని





**తొర్రూరు అక్షిత న్యూస్:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామానికి చెందిన నకేర కంటి కళ్యాణ్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవే పరమావధిగా భావిస్తూ బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ ఓ అభిమాని ముందుకు సాగుతున్నారు. పవన్ కళ్యాణ్ ఆలోచనలు, ప్రజల సమస్యలపై స్పందించే తీరుతో స్ఫూర్తి పొందిన ఆయన, సమాజానికి తనవంతు సహాయం అందించాలనే సంకల్పంతో సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల కిస్టాపురం గ్రామంలో అకాల మరణం చెందిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేస్తూ 25 కేజీల బియ్యం సహాయం చేస్తూ... ఆ గ్రామానికి చెందిన నకేర కంటి ముత్తయ్య, నకేర కంటి వంశీ, స్వప్న, భూలక్ష్మీ అకాల మరణానికి చింతిస్తూ వారి చిత్రపటాలకు పూలమాలవేసి వారి కుటుంబాలకు తన వంతుగా సహాయం చేస్తూ ప్రజల కష్టాలను తెలుసుకుని వారికి అండగా నిలవడం, అవసరమైన వారికి సహాయం చేయడం, యువతను సామాజిక సేవ వైపు ప్రోత్సహించడం వంటి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. జనసేన గ్రామ పార్టీ అధ్యక్షుడు నకేర కంటి కళ్యాణ్ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడమే తన లక్ష్యమని ఆయన పేర్కొంటున్నారు.

పవన్ కళ్యాణ్ చూపిన ప్రజా సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. అభిమానం మాటల్లో కాకుండా సేవా రూపంలో చూపించాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ఈ అభిమాని పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సుమన్, దినేష్, రాజు, శివ , జోసఫ్,స్వామి తేజ్,కిరణ్, కిషోర్ సన్నీ, వంశీ, రోహిత్ తదితరులు పాల్గొన్నారు..

## వర్షాలు కురవాలి.. అలంపూర్ నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలి

### వరుణ యాగ పాదయాత్రకు భారీ స్పందన

### అలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభం



**అలంపూర్, ఆగస్టు 20 అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి రైతుల పంటలు పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ అలంపూర్ నియోజకవర్గంలో వరుణ యాగ పాదయాత్రను ఘనంగా ప్రారంభించారు. అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ ఆధ్వర్యంలో అలంపూర్ కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. బుధవారం ఉదయం 11:29 గంటలకు శాంతినగర్‌లోని ఈశ్వరమ్మ గుడి--రవీంద్ర హైస్కూల్ వద్ద పాదయాత్ర ప్రారంభమైంది. కృష్ణా, తుంగభద్ర జలాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. అక్కడి నుంచి జులేకల్ శివాలయం మీదుగా ఆర్డీఎస్ కాలువ వరకు పాదయాత్ర కొనసాగింది.

తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురిసి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ఈ పాదయాత్ర చేపట్టారు. “తెలంగాణ సుభిక్షంగా ఉండాలి--ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి” అనే సంకల్పంతో కార్యక్రమం కొనసాగింది.

పాదయాత్రకు నియోజకవర్గంలోని రైతులు, మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరై సంఘీభావం తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల మండల అధ్యక్షులు, సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భారీగా ప్రజలు తరలిరావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.